జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 19 మే 2026 పేజీలు : 14




మునగ టీ ఉత్పత్తిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## ప్రతి ఒక్కరూ శారీరక మానసిక
# ఆరోగ్యంపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న విద్యా గ్రామర్ స్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు...మిగతా 2లో





## అనాధఆశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి మాధవిలత

**భువనగిరి,మే 18 (ప్రజాజ్యోతి)**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత, రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని,సందర్శించారు. ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులను ముఖా ముఖి,జరిపి ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న ...మిగతా 2లో



## యోగాతో ఆరోగ్యం.. రన్‌తో ఉత్సాహం

### ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యం

### - ఇంచార్జి ఎంపీడీఓ యాపాల సత్యనారాయణ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి)**

మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక--99 కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ సంయుక్త ...మిగతా 2లో

## ప్రకృతి సంపదను కాపాడటం
# ప్రతి ఒక్కరి బాధ్యత
7






## 108లో మహిళ ప్రసవం.. -తల్లీ బిడ్డ క్షేమం..

ప్రసూతి నొప్పులతో ఇబ్బందులు పడుతున్న మహిళకు 108 అంబులెన్స్ సిబ్బంది సోమవారం సాధారణ ప్రసవం చేశారు.

# మునుగ టీ ఉత్పత్తిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**భువనగిరి, మే 18(ప్రజా జ్యోతి న్యూస్)**

యాదాద్రి ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ మహిళల ఆధ్వర్యంలో తయారు చేసిన మునుగ టీ ఉత్పత్తిని అనురాగ్ జయంతి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు స్వయంగా తయారు చేస్తున్న మునుగ టీ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులు గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని, అటువంటి స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. మహిళలు తయారు చేసిన టీ ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ అవకాశాల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అభినందించారు. మహిళా సంఘాలు కొత్త తరహా ఆవిష్కరణలతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకారెడ్డి, భాస్కర్ రావు, నాగిరెడ్డి, రమణా రెడ్డి, మాధవి, జిల్లా అధికారులు, పత్రిక విలేకరులు, ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# అనాధఆశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి మాధవిలత

(మొదటి పేజీ తరువాయి)

వసతుల గురించి సమీక్షించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధులకు ఆశ్రమము ముందు స్థలంలో సరైన నీడకై షెడ్ ను,ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేసారు. తదుపరి భువనగిరి లోని గ్రేస్,బాలల హోం ను సందర్శించి,ఈ వేసవి సెలవులలో బాలలకు వివిధ,స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# యోగాతో ఆరోగ్యం.. రన్‌తో ఉత్సాహం

**ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యం**

**- ఇంచార్జి ఎంపీడీఓ యాపాల సత్యనారాయణ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో రన్ మరియు యోగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి ఎంపీడీఓ యాపాల సత్యనారాయణ రెడ్డి హాజరై యోగ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం నిర్వహించిన 2కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగ చేయడం ద్వారా



శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లైలా, సర్పంచులు చిలువేరు లక్ష్మయ్య, ఆర్ల కావ్య వెంకటేష్, బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, ఉపాధ్యక్షుడు లింగస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహకార కార్యదర్శులు దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారి కొండమడుగు మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు కొండమడుగు శ్రీనివాస్, సరిత రెడ్డి, సుమలత పాల్గొన్నారు.

# 108లో మహిళ ప్రసవం.. -తల్లీ బిడ్డ క్షేమం..

**హుజూర్ నగర్ మే 18(ప్రజా జ్యోతి)**

ప్రసూతి నొప్పులతో ఇబ్బందులు పడుతున్న మహిళకు 108 అంబులెన్స్ సిబ్బంది సోమవారం సాధారణ ప్రసవం చేశారు. మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన భీమపంగు ఉషారాణి కి నెలలు నిండటంతో ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. దీంతో ఆమె కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ప్రమీలకు సమాచారం ఇవ్వడంతో ఆమె వెంటనే 108కి సంచారం అందజేశారు. కాగా గ్రామానికి చేరుకున్న 108 సిబ్బంది హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా లింగగిరి సమీపంలోకి రాగానే నొప్పులు అదికం కావటంతో వాహనాన్ని పక్కకు నిలిపారు. ఈఎంటి బొప్పాని రవి కుమార్, పైలట్ మామిడి నరహరి లు సాధారణ ప్రసవం చేశారు. ప్రసవంలో పుట్టిన పాపను, తల్లిని హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు తల్లి, కూతురు పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అంబులెన్స్ లో డెలివరీ చేసి తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడిన పైలెట్ ఈఎంటిలను వైద్య సిబ్బంది, మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు యువజన వారోత్సవం నిర్వహించనున్నాము. ఇందులో భాగంగా సోమవారం ఫిట్, యాక్టివ్ తెలంగాణ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి, ఈ వారం రోజులపాటు ఫిట్ తెలంగాణ ఫిజికల్ లీటరసి పై కార్యక్రమాలు ఉంటాయి. మనుషులు ప్రతిరోజు వివిధ పనుల నిర్వహించడం వల్ల శరీరం అలసటకు గురవుతుంది, అందువల్ల ఆరోగ్యకరమైన భోజనంతోపాటు, వ్యాయామం, యోగ వంటివి చేయాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫిట్నెస్ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి. యోగ, శారీరక వ్యాయామం ఇందుకు పనికొస్తాయి. యోగా జీవితంలో ఒక భాగం కావాలి.... ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ అనుసరిస్తే ఎలాంటి రోగాలు దరిచేరావు. ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు. ఈ వారం రోజులపాటు ఫిట్ నెస్ తో పాటు, పర్యాటకానికి సంబంధించిన కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి అక్బర్ అలీ, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే మారథన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు.





# నిరుపేద విద్యార్థికి లక్ష ఆర్థిక సహాయం అందించిన జడల యషీల్ గౌడ్



భువనగిరి,మే 18 (ప్రజాజ్యోతి)

ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో,యాదాద్రి భువనగిరి జిల్లా టాప్ ర్యాంకు భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై,స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ 581/600 సాధించారు. వారి ఉన్నత చదువుల కొరకు(జె వై జి )ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్ ఇంటర్మీడి యట్ చదువుకై పూర్తిబాధ్యత తీసుకున్నట్లు మరియు ముందస్తుగా,నగదు 1లక్ష రూ ఆర్థిక సహాయం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్,జడల అమరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారి తండ్రి సారా మల్లేశం గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిభవిష్యత్తు చదువులకై పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తానని భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా వారి తండ్రి సార మల్లేష్ గౌడ్ మాట్లా డుతూ నా,కుమారుడి చదువుకై ఆర్థిక సహాయం అందజేస్తున్న జడల యషిల్ గౌడ్ కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన..

నూతనకల్ ...మే 18 (ప్రజా జ్యోతి):

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై సోమవారం సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ఆటోకు తాడు కట్టి లాగుతూ నిరసన జండాలతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ పెంచిన ధరలతో పేద ప్రజలపై పెను భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ శ్రీనివాస్, చిల్పకుంట్ల ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి,అంజపల్లి లక్ష్మయ్య, బత్తుల తిరుమలేష్, బాణాల విజయ్ రెడ్డి,కూసు బాలకృష్ణ,పెద్దింటి జగన్ రెడ్డి, సుంకిరెడ్డి జనార్దన్ రెడ్డి,బత్తుల రవి,తొట్ల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది

## ఆధునిక సాంకేతికతతో ఆలేరు పోలీస్ స్టేషన్ సేవలు విస్తరన

## జిల్లా ఎస్పీ అక్షంశ్ యాదవ్ ఐపీఎస్

ఆలేరు, మే 18(ప్రజా జ్యోతి):

ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ఆలేరు పోలీస్ స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అక్షంశ్ యాదవ్ ఐపీఎస్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దుతూ, ప్రతి ఫిర్యాదుదారుడికి వేగవంతమైన సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పాటిస్తూ, సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రెడ్రెసల్ వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించారు.మహిళలు, చిన్నారులు, వృద్ధులు, బలహీన వర్గాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, పెండింగ్ కేసులు, బ్లాక్ టికెటింగ్ వంటి అక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.నేర నియంత్రణలో భాగంగా ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ, సీసీటీవీ పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వెల్లడించారు. గ్రామాలు, పట్టణాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ ంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ యాలాద్రి, ఎస్సై వినయ్ కుమార్, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు






# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**-హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో ముమ్మర తనిఖీలు**

**-వలస కార్మికుల వివరాల సేకరణ**

**-పది మందిపై బైండోవర్ కేసులు నమోదు**

**-పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ చరమందరాజు ఎస్ఐ చలికంటి నరేష్**

హుజూర్ నగర్ మే 18 (ప్రజా జ్యోతి)

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, సబ్ ఇన్స్పెక్టర్ చలికంటి నరేష్ లు తెలిపారు.సోమవారం హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోనీ వలస కార్మికులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ల వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, హోటళ్లు, టీ స్టాళ్లు, బేకరీలు,






పెయింటింగ్ వర్క్స్ మరియు పంచర్ షాపుల్లో పనిచేస్తున్న వలస కార్మికులను ఆయా స్టేషన్లకు పిలిపించి వివరాలు సేకరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థానికంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కార్మికుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా వలస కార్మికుల ఆధార్ కార్డు వివరాలను పరిశీలించి, వారి వేలిముద్రలను (ఫింగర్ ప్రింట్స్) ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. స్థానికంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు ఈ చర్యలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో పాత నేర చరిత్ర, అనుమానాస్పద ప్రవర్తన కలిగిన పది మందిని గుర్తించి, వారిపై ముందస్తు జాగ్రత్తగా బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోకుండా రాజకీయాలు చేయటం సిగ్గుచేటు..

## నెలలు గడిచిన వడ్లు కొనుగోలు చేయని ప్రభుత్వం



**ఆత్మకూర్ ఎం మే 18 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డు లో గల వడ్ల కొనుగోలు కేంద్రమును పరిశీలించన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల పక్షాన కొట్లాడిన మాపైన నిందలు వేయటం సిగ్గుచేటు ఆదివారం రోజు లారీలు వస్తాయ అమలి కూలీలకు సెలవు దినం అని అంటున్న మీకు మార్కెట్ యార్డు కి వచ్చే లారీలు కనిపించటం లేదా,అస్సలు అధికార పార్టీ అని గొప్పలు చెప్పుకునే మీరు మన ఆత్మకూర్(యం) పట్టణ కేంద్రంలో ఎంత మంది రైతుల వడ్లు ఉన్నాయి ఎంత మందివి రైతల వడ్లు కాంట అయ్యాయి అనే సోయి అన్న మీకు ఉందా,మార్కెట్ ప్రారంభించి 40 రోజులు దాటినా ఇప్పటికి 130 మంది రైతులకు 30 పైన రైతులవి 24 లారీల లోడ్ అయిపోయింది అంటే మీ ప్రభుత్వం యొక్క పని తీరు అర్థం అవుతుంది. ఆదివారం అమలి కూలీల సెలవు అని కూడా తెలియదా సర్పంచ్ కి అని విమర్శ చేసిన మీకు బయట వేరే మిల్లుల నుండి బీహార్ అమలిలతో మన మార్కెట్ యార్డుకి వడ్లు లోడ్ చేసిన లారీలు ఎన్ని వచ్చాయో మీకు తెలుసా,ఎమ్మెల్యే కి చెప్పి కొనుగోలు వేగవంతం చేసి చూపించండి అంతేకానీ చిల్లర రాజకీయ విమర్శలు చేస్తూ నవ్వుల పాలు కాకండి,రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే రైతులను కలిసి మనోధైర్యం నింపండి అంతేకాని అవగహన లేని విమర్శలు చేసి అపహాస్యం కాకండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిక నరేష్ ,రైతులు ఎలాగందుల మల్లయ్య, గుండెబోయిన సత్తయ్య,నాతి రాజు, మజ్జిక రాంబాబు, నాయకులు లోడి వెంకటయ్య గడ్డం సతీష్,గట్టు విశాల్, ఎండీ అహ్మద్,పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు

# పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఆత్మకూర్ ఎం మే 18(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు తిప్పని పరమేష్ ఆధ్వర్యంలో పల్లెపహాడ్ గ్రామంలో పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా కమిటీ సభ్యులు కొమిరిశెట్టి నరసింహులు, సోమసాని కృష్ణ, దాచేపల్లి కృష్ణ, కోట సుధాకర్ సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో పెరిక సంఘం నూతన అధ్యక్షునిగా అల్లంశెట్టి సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా సుంకరి ప్రవీణ్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. సంఘ ఐక్యతతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల-పరశురాం సుంకరి అంజయ్య, సుంకరి రామచంద్రు, సుంకరి పరశురాములు, సుంకరి రాములు, మాజీ అధ్యక్షుడు కుసుమణి సత్యనారాయణ, ఉస్మాని హరిచంద్ర, కుసుమతి పరశురాములు, లక్కాస్ శంకరయ్య, ఈ తదితరులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.. ఎమ్మెల్యే: ఉత్తమ్ పద్మావతి

**మోతె మే 18( ప్రజా జ్యోతి ):**

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని మామిళ్ళగూడెంలో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరగాలని ప్రతి గ్రామంలోనూ విద్యుత్ ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ఏర్పడే సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అక్కడనుండి మోతె వెళ్ళి మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అయిన నాగేశ్వరరావు కుమార్తెల పట్టువస్త్రా అలంకరణ వేడుకలో పాల్గొన్నారు. పాల్గొని నాగేశ్వరరావు కుమార్తెలను ఆశీర్వదించారు. అనంతరం రైతుల అభివృద్ధి కోసం మోతె చుట్టుపక్కల గ్రామాలలో వ్యవసాయం వ్యవసాయదారులు అభివృద్ధి చెందాలని మండల కేంద్రంలో నూతన జిల్లా సహకార సంఘం బ్యాంకు ను ప్రారంభించారు. అనంతరం రైతుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. రైతులు చేసే వ్యవసాయంలో తోడ్పాటు అందించుటకు ఆర్థికపరమైన అవసరాలను తీరుస్తూ వ్యవసాయంలో మరింత సహకారం అందిస్తూ రైతును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి జిల్లా సహకార సంఘం బ్యాంకు రైతులకు సంపూర్ణంగా ఉపయోగపడుతుందని రైతులకు పూర్తిస్థాయి మద్దతుగా నిలుస్తుందని ఈ బ్యాంకు మోతె మండల కేంద్రంలో ప్రారంభించడానికి గల ముఖ్య కారణం రైతుల సంక్షేమం కోసమేనని రైతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు మండలంలో చేస్తామని అన్నారు. రైతుల అభివృద్దె తమ అభివృద్ధి అని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని తెలిపారు. అనంతరం మోతె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. కాలానుగుణంగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో టి ఆంజనేయులు, ఏపీఓ, ఏపీఎంలు, అన్ని శాఖల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సేల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, విద్యుత్ డిఇ వెంకటకృష్ణ, ఏ ఇ శాంతి, లైన్మెన్లు, సబ్ స్టేషన్ ఆపరేటర్స్, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు కార్యకర్తల పాల్గొన్నారు.



# మజ్జిగ పంపిణీతో పేదల దాహార్తిని తీర్చడం అభినందనీయం: వేమన్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 18, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో దాతల సహకారంతో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణానికి చెందిన ధనలక్ష్మి ట్రేడర్స్ యజమాని బండారు శ్రీకాంత్ చలివేంద్రానికి 100 కేజీల పెరుగు విరాళంగా అందించి మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ప్రస్తుతం ఎండలు రోజురోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో చలివేంద్రం వద్ద ప్రజల రద్దీ పెరుగుతోందని, దీనికి అనుగుణంగా దాతలు ముందుకు వచ్చి మజ్జిగ పంపిణీ చేయడం గొప్ప విషయమని వేమన్ రెడ్డి పేర్కొన్నారు. పేదలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని అన్నారు. కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సేవలను విస్తరించాలని ఆకాంక్షించారు.



# టి జి ఆర్ జె సి పరీక్షలో గుండమల్ల అక్షితకు 214 వ ర్యాంకు

**సంస్థాన్ నారాయణపురం,**



మే 18, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గుండమల్ల అక్షిత తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాలల సీటు కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 214వ ర్యాంకు ను సాధించి సత్తా చాటింది. పదవ తరగతి పరీక్షల్లో 569 మార్కులు సాధించి మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానాన్ని సాధించింది. మండల స్థాయి ర్యాంకర్లను ఇటీవలనే జిల్లా కలెక్టర్ సన్మానించారు. గ్రామంలో పలువురు ప్రశంసలు అందుకుంటున్నది. ఈరోజు గురుకుల కళాశాలల ప్రవేశ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 214 ర్యాంకు సాధించి గుండమల్ల అక్షిత మరో మారు తన పట్టుదలను నిరూపించింది. గురుకుల కళాశాలల ప్రవేశ పరీక్షలో ర్యాంకు సాధించిన అక్షితను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. భవిష్యతు _లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# విజయపురి పట్టణ నూతన ఎస్ఐ గా కే సతీష్

**నాగార్జునసాగర్ మే 18 ప్రజా జ్యోతి**




నాగార్జునసాగర్ విజయపురి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కే సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తయ్య బదిలీ కావడంతో,ఆయన స్థానంలో దేవరకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సతీష్ విజయ పూరి పట్టణ నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు.ముత్తయ్యను ఎస్పీ ఆఫీసుకు వేకెన్సీ ఇన్ రిజర్వ్ గా బదిలీ అయ్యారు,ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ విజయపురి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు,అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని,శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు, స్థానిక నాయకులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర నేత చల్లమల్ల కృష్ణారెడ్డి కుమారుని నిశ్చితార్థ వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,
మే 18, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి కుమారుడు వినీత్ రెడ్డి, లిపి రెడ్డిల నిశ్చితార్థ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు పాల్గొని అభినందించారు. హైదరాబాదులోని పెద్ద గోల్కొండ వద్దనున్న శ్రీ మంత్ర కన్వెన్షన్ లో ఆదివారం రాత్రి నిశ్చితార్థ వేడుకలు ఘనంగా జరిగాయి. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో చలమల్ల కృష్ణారెడ్డి సోదరుడు నరసింహారెడ్డి, కుటుంబ సభ్యులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు భారీ ఎత్తున పాల్గొని కాబోయే వధూవరులను అభినందించారు.



# ప్రతి ఒక్కరు అధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**నాగారం మే 18 ప్రజా జ్యోతి.**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఏ ఐ సి సి సభ్యులు సర్వోత్తమ రెడ్డి వేరువేరు గ వచ్చి అన్నారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో నిర్వహించే గంగా దేవమ్మ తల్లి రెండవ సంవత్సర ఉత్సవాలలో వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని పెంపొందించుకోవాలి అన్నారు. గంగా దేవమ్మ తల్లి ఆశీసులతో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య జిల్లా నాయకుల యోగానంద చారి జిల్లా ఉపాధ్యక్షులు తోడుసు లింగయ్య బయ్యం వెంకన్న కన్నెబోయిన వెంకట బిక్షం యలమకంటి సోమయ్య కొండ మల్లేష్ సర్పంచులు బయ్యం సుజాత ఆకుల బుచ్చిబాబు గండమల్ల లక్ష్మయ్య ఉప సర్పంచ్



నరేందర్ రెడ్డి మోహన్ రెడ్డి లింగయ్య ఆలయ కమిటీ అధ్యక్షులు అనిల్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉంది

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**చిట్యాల మే 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతం చేసే విషయమై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో నిర్వహించిన "మాక్



డ్రిల్" నమూనా విన్యాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై వివిధ జిల్లాలలో సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధతకు ఎంపిక కాగా, ఈ నమూనా కార్యక్రమాన్ని పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాస్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించడం జరిగింది. నమూనా విన్యాసాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత కంపెనీ తక్షణమే స్పందించాలని, ఫైర్, వాటర్, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు నిర్దేశించిన సమయంలో అప్రమత్తం కావాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ వారిని వారు కాపాడుకుంటూనే, తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందనతో



పాటు, పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం, తద్వారా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు నమూనా విన్యాసాలు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులను ఏ విధంగా సంరక్షించుకోవాలో తెలుస్తుందని చెప్పారు. ఇలాంటి విన్యాసాల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు చనిపోయేవారి సంఖ్యను పూర్తిగా తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్సలను అందించవచ్చని, తద్వారా సంఘటన సంభవించినప్పుడు ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు హైదరాబాద్ నుండి కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో పరిశీలించారు.



# ప్రజావాణి దరఖాస్తును అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి



రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



నల్గొండ మే 18(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 89, కాగా రెవిన్యూ శాఖకు 29 రాగా, తక్కిన 60 ఇతర శాఖలకు చెందినవి వచ్చాయి. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి రాజకుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి

**సెన్సస్ పనులు వేగంగా పూర్తి చేసేలా సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి**

**సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ మే 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సోమవారం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ధాన్యం కొనుగోలు, సెన్సస్, సాదా బైనామా, ఎస్ఐఆర్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎమ్మెస్వోలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో భాగంగా ప్రతిరోజు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే కొన్ని సెంటర్లు మూతపడిన నేపథ్యంలో అక్కడి వనరులను ఇతర కేంద్రాల్లో వినియోగించాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎస్‌హెచ్‌వోలు బాధ్యతగా వ్యవహరించి ట్రాన్స్‌పోర్ట్ శాఖ సమన్వయంతో ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు. జనగణనకు సంబంధించి జూన్ 9 నాటికి 100 శాతం పూర్తి చేయాలని, ఆర్డీవోలు, కమిషనర్లు బిఎల్ఓలతో సమన్వయం చేసుకుని హెచ్ఎల్బీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు ఇచ్చిన టార్గెట్‌ను 20 రోజుల్లో పూర్తి చేయాలని, రోజుకు కనీసం 30 హెచ్ఎల్బీలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులపై బిఎల్ఓలతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి 90 శాతం పూర్తి అయిన ప్రాంతాలను 100 శాతం పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. చనిపోయిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, డబుల్ ఓట్ల తొలగింపుతో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుందని ఉన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లేబర్



రిపోర్టులు త్వరగా నమోదు చేయాలని, అర్హులైన వారికి జాబ్ కార్డులు వెంటనే జారీ చేయాలని తెలిపారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం ఫుడ్ కోర్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఐదు మాత్రమే ప్రారంభమైనందున మిగతావి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్కో ఫుడ్ కోర్ట్‌ను రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని, ఇవి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపంతి నాయక్ ,సి పి ఓ శ్రీనివాస్ నాయక్, తదితరులు హాజరయ్యారు.



# పెళ్లిపాకల చెరువులో మహిళ మృతదేహం కలకలం

**ఏడు నెలలుగా అదృశ్యమైన మహిళ చెరువులో మృతిగా వెలుగు**

**కొండమల్లేపల్లి, మే 18, (ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి మండల పరిధిలో గల గుడి తండా గ్రామ పక్కన ఉన్న పెళ్లిపాకల చెరువులో మహిళ మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలు కారోబార్ తండాకు చెందిన నేనావత్ నానకు భర్త దేశ్య (55), ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి చెందిన మహిళగా గుర్తించారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే ఆమె మతిస్థిమితం సరిగా లేక గత ఏడాది అక్టోబర్ 27, 2025న దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి



వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై అప్పట్లో దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు కూడా నమోదైంది.మృతదేహాన్ని పరిశీలించిన భర్త దేశ్య.. చీర దుస్తులు, మెడలో ఉన్న మంగళసూత్రం, జుట్టు ఆధారంగా ఆమెను తన భార్యగా గుర్తించాడు.గుడి తండా గ్రామస్తుల వాంగ్మూలం ప్రకారం.. మహిళ కనిపించకుండా పోయిన మూడు రోజుల తర్వాత గ్రామంలో తిరుగుతూ కనిపించినట్లు తెలిపారు. గ్రామ సమీపంలోని చెరువులో ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మృతురాలి అసలు మరణ కారణాలను తెలుసుకునేందుకు పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. గుడి తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి మద్ది నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

# నూతన ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మఠంపల్లి మే 18(ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల నూతన ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ ను మఠంపల్లి సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.సోమవారం మఠంపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై ప్రవీణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన ఎస్సై ప్రవీణ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల




ప్రజలకు మంచి సేవలు అందించేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మాలోతు సక్రు నాయక్,పిచ్చి రెడ్డి,బాలు నాయక్,ఉపసర్పంచ్లు శౌరి, శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు బైకులిస్తే జైలుకే:

**కోదాడ సిఐ శివశంకర్ సీరియస్ వార్నింగ్..**

**ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం,75 బైకులు సీజ్!**

**కోదాడ రూరల్, మే 18(ప్రజాజ్యోతి):**

రోడ్లపై నిర్లక్ష్యంగా తిరుగుతూ, ప్రాణాల మీదకు తెచ్చుకునే వాహనదారుల ఆట కట్టించేందుకు కోదాడ పోలీసులు రంగంలోకి దిగారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను నవ్వులాటగా మార్చుకుంటూ,ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి ప్రమాదకర ఉల్లంఘనలకు పాల్పడుతున్న




వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కోదాడ టౌన్ సిఐ ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా నిర్వహించిన మెరుపు తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన 75 మోటార్ సైకిళ్లను పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనదారులకు, వారి తల్లిదండ్రులకు టౌన్ పోలీస్ స్టేషన్ వేదికగా గట్టి కౌన్సిలింగ్ ఇచ్చారు.

?ఈ సందర్భంగా కోదాడ సిఐ శివశంకర్ తల్లిదండ్రుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటుగా హెచ్చరించారు.ముఖ్యంగా ఈ సమ్మర్ సీజన్లో హాలిడేస్ ఉన్నాయి కాబట్టి స్టూడెంట్స్ కి విచ్చలవిడిగా వెహికల్స్ ఇచ్చి రోడ్లమీదకు వదిలేస్తే తాటా తీస్తాం అని హెచ్చరించారు. మైనర్ పిల్లల చేతికి బైకులు ఇచ్చి రోడ్ల మీదకు వదిలేస్తే ఇకపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, నేరుగా తల్లిదండ్రులపైనే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని డెడ్‌లైన్ విధించారు. కేసులు బుక్ అయితే భవిష్యత్తులో మీ పిల్లల చదువులకు, ఉద్యోగాలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని, ఈ బాధ్యతను తల్లిదండ్రులే పూర్తిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పిల్లలకు కేవలం లక్షలు పోసి బండి కొనివ్వడం కాదు, రోడ్డుపై ఎలా వెళ్లాలో మార్గదర్శకాలు, క్రమశిక్షణ నేర్పడం తల్లిదండ్రుల కనీస బాధ్యతని, మీ నిర్లక్ష్యం వల్ల మీ పిల్లల ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు కూడా గాల్లో కలుస్తున్నాయని మండిపడ్డారు. ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్




చేస్తూ దొరికితే బండ్లు సీజ్ చేయడమే కాదు, భారీ జరిమానాలు తప్పవన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖ సీరియస్‌గా ఉందని, ఈ తనిఖీల్లో కోదాడ సీఐ శివశంకర్‌తో పాటు ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, టౌన్ ఎస్ఐలు బొలిశెట్టి సుధీర్, మల్సూర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

**అడవుల సంరక్షణ పై సమీక్ష**

**అడవుల సంరక్షకై ప్రత్యేక చర్యలు**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ మే 18(ప్రజాజ్యోతి ప్రతినిధి): అడవుల సంరక్షకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తన చాంబర్లో జిల్లాలో అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు. అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,



జిల్లాలో ప్రభుత్వ భూముల్లోనే కాకుండా ప్రైవేట్ భూముల్లో కూడా ఉన్న అడవి ప్రాంతాలను గుర్తించి వాటిని పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



అని, అడవుల పరిరక్షణతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు.అటవీ ప్రాంతాల గుర్తింపులో రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు సమన్వయంతో పని చేయాలని, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి చెట్ల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, డీమ్డ్ ఫారెస్ట్‌గా గుర్తింపు పొందే ప్రాంతాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించేందుకు అడవుల పరిరక్షణ అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ రాజశేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి వై. శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారులు వి. చంద్రమోహన్, వీరేంద్రబాబు హాజరయ్యారు.

# యువతకు క్రీడా సామాగ్రిని బహుకరణ

**మఠంపల్లి మే 18 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన తండ పెద్ద భూక్యా రవి నాయక్ కుమారుడు భారత భూక్యా విష్ణు నాయక్



వారి యొక్క తాత పెదనాన్న భూక్యా బద్య నాయక్,వెంకటేశ్వర్లు నాయక్ జ్ఞాపకార్థం యువకులు క్రీడల్లో రాణించాలని ఏకైక లక్ష్యంతో యువత యొక్క ఆలోచన అనుగుణంగా వారికి నూతన క్రీడ సామగ్రిని బహుకరించారు.యువత ఉన్నత లక్ష్యాలను చేరాలని చదువు ఒకటే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని ఈ సందర్భంగా చెప్పారు.కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన పీ హెచ్ సీ ని పరిశీలించిన కలెక్టర్

నారాయణ పేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. కోటి 43 లక్షల తో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక పరిశీలించారు. కేంద్రంలోని వివిధ విభాగాల గదులను చూశారు. ఇంత వరకు కృష్ణా మండలానికి పీ హెచ్ సీ లేదా అని ప్రశ్నించగా కృష్ణా మండలం కొత్తగా ఏర్పడిందని, గతంలో మాగనూరు పీ హెచ్ సీ లోనే కృష్ణ మండలానికి చెందిన ప్రజలు సేవలు పొందేవారని, ఇప్పుడు కొత్తగా నిర్మించిన పీ హెచ్ సీ అందుబాటులోకి రానుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కలెక్టర్ కు తెలిపారు. నూతన



పీ హెచ్ సీ లో ఇంకా ఏమైనా పనులు మిగిలి పోయాయా? అని కలెక్టర్ అడగడంతో .. పనులన్నీ పూర్తయ్యాయని డీ ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. అయితే జూన్ 2 న నూతన పీ హెచ్ సీ ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తహాసిల్దార్ శ్రీనివాస్, డిపివో బిక్షపతి, కృష్ణా గ్రామ సర్పంచి నగేష్, తదితరులు పాల్గొన్నారు.